
“వీరయ్యా! వీరయ్యా ... చంద్రమ్మా!... ఎక్కడ చచ్చారు?” ఫినిషింగ్ వర్కు పూర్తిఅవుతూన్న ప్యాలెస్‌లాటి కొత్త భవంతి ముందు సాయంత్రం వేళ మారుతి కారు దిగి గేటు దగ్గరే గొంతు చించుకుని అరిచాడు షావుకారు నాగేంద్రబాబు. దరిద్రపు పనిమనుషులు! ఈ అలగాజనాలెపుడూ ఇంతే! తీసుకున్న డబ్బుకి విశ్వాసంగా పనిచెయ్యాలని తోచని పనిదొంగలు, సోమరిపోతులు. వీరయ్యనీ, చంద్రమ్మనీ సంవత్సరం నుంచి కొత్తింటి పనిలో పెట్టుకుని రోజు కూలి ఇవ్వడమే కాక, ఆ స్థలంలోనే ఓ మూల గుడిసె వేయించి వాచ్‌మేన్‌గా కూడా నియమించి నెలకి ఐదు వందలు – అక్షరాలా ఐదు వందలు కరకు రూపాయలు జీతం ఇస్తున్నాడాయె. ఇరవై నాలుగ్గంటలూ కాపలా కుక్కలా విశ్వాసంగా కొత్తింటిని కాపలా కాయవలసిన మనుషులు తను వచ్చేసరికి గైర్హాజరైతే వళ్ళు మండదా మరి?




ఇలా అయితే సిద్ధాంతి పెట్టిన గృహప్రవేశ ముహూర్తం రోజుకి పెయింటింగ్, డెకరేషన్, గార్డెను పన్లూ పూర్తయ్యేనా? వల్గురి కళ్ళూ చెదిరేలా ఎంత అట్టహాసంగా, దర్పంగా గృహప్రవేశం చెయ్యాలనుకుంటున్నాడు తను! ఇటువంటి పనిదొంగల వల్ల అనుకున్న కార్యక్రమానికి లోటు జరిగితే తను భరించగలడా? పోనీ వీళ్ళని పని లోంచి తీసేసి వేరే ఎవరినైనా పెడదామా అంటే నమ్మదగ్గ మనుషులే కరువైపోయారు. అందరూ దొంగ వెధవల్లాగే కనిపిస్తూన్నారు. ఎవర్ని నమ్మడం? కంట్లో కనుపాపని మాయం చేసేసి సిమెంటు బస్తాలు, గునపాలు, పారలు, కలప,ఎలక్ట్రికల్ ఫిట్టింగులు ఏది చేతికందితే దాన్ని మాయం చేసేస్తారు నీతినిజాయితీ లేని అలగాజనాలు! ఎంతపని దొంగలైనా వీరయ్య, చంద్రమ్మల దగ్గర దొంగబుద్ధి మాత్రం తను చూడలేదు. గృహప్రవేశం అయ్యే దాకా వీళ్ళకి అప్పనంగా జీతం ఇవ్వక తప్పదు.

వీరయ్య తన డొక్కు ఆవుని పచ్చికబయల్లోకి తోలుకుపోయాడు కాబోలు. తనకి దూరడానికి కంతలేదుగానీ మెడకో డోలన్నట్టు సొంత గుడిసైనా లేని వీరయ్యకి ఓ బక్క ఆవు, దానికో దూడాను! వాడి ఆవు కాదుగానీ కాంపౌండు అంతా దాని పేడతో చీదరగా వుంది. ఇదంతా ఎప్పడు శుభ్రపడుతుంది? ఎప్పడు గార్డెనూ, లాన్ పెంచడం? ఇవన్నీ ముహూర్తం రోజుకి అయ్యేనా? కొత్త ఇంటి గృహప్రవేశానికి గార్డెన్ మధ్యలో లాన్ వేయించి పట్టుకుచ్చులాటి కార్పెట్ గ్రాస్ మధ్య బఫే డిన్నర్ ఎరేంజి చెయ్యాలనుకున్న తన చిరకాల వాంఛ నెరవేరుతుందా? ముందు వీరయ్య డొక్కు ఆవునీ, దూడనీ ఇక్కడ నుంచి తీయించెయ్యాలి. లేకపోతే కొత్త భవంతి కాస్తా పేడకంపు కొట్టేలా వుంది. వీరయ్య పాలివ్వని ఆ బక్క ఆవుని పట్టుకుని వేలాడతాడెందుకో! ఆ ఆవుని చూస్తే తనకి భలే చిరాకు. తనని చూస్తే ఎపుడూ కొమ్ములు విసురుతుంది.

వీరయ్య ఆ డొక్కు ఆవుమెడలో రంగు పూసల దండలూ, చిరుగంటల పట్టీ వేలాడగట్టి దాని గంగ

# గోవు మాలచ్చిమి

## ఓ.ఆర్. ఇంద్ర




డోలు దువ్వుతూ 'అమ్మ-మాలచ్చిమమ్మ' అంటూ మనిషితో మాటాడినట్టు దానితో మాట్లాడతాడు! ఆదోపిచ్చి ఆ ముసలాడికి. తనకి ఆవులూ, గేదెలూ లాటి జంతువులంటే తగని చిరాకు. "పాలివ్వని ఆ ఆవునెందుకు కష్టపడి పెంచుతావ్? కబేళాకి తోలెయ్యక" అని తనోసారి అంటే ఎంత బాధ పడి గింజుకుపోయాడు ముసిలాడు! లెంపలు వేసుకుంటూ "ఆవు మాలచ్చిమి బాబూ. పాలివ్వ డంలేదని కబేళాకి తోలెయ్యడవే! తల్లి ముస లిదైందని చంపుకుంటున్నావా బాబూ?" అంటూ ముసలి వెధవ తనకే బుద్దులు చెప్పాడు! జంతు వులూ, మనుషులూ ఒకటేనా? తన తల్లి ముస లయితే మాత్రవే? దాని వంటి మీద కేజీలకొద్దీ బంగారం మూలుగుతోంది. ఆవిడ హరీ అంటే గానీ దాన్ని ముట్టుకోవడం కుదర్దు. అందుకే తను ఆ ముసల్దాన్ని సామానుల గదిలో ఓ విరి గిన సామానులా ఓ మూల కుదేసాడు. అయినా వీరయ్య గురించీ, వాడి డొక్కావు గురించీ తను ఇంతాలోచించడవేమిటి? అనుకుంటూ స్టోర్రూమ్ తలుపులు తీసి అన్నీ చెక్ చేసుకున్నాడు. అన్నీ సక్రమంగానే వున్నాయి.

ఈలోపులో నెత్తి మీద చిన్న పచ్చగడ్డి మోపు పెట్టుకుని వచ్చిన చంద్రమ్మ షావుకారుని చూసి కంగారుపడింది. ఆవుకి కాలు విరిగి నడవలేక పోతోందనీ, దానికి కట్టు కట్టించడానికి వీరయ్య ఇపుడే వెళ్ళాడని చెప్పింది. ఆవుకి వైద్యం చేయిం చడానికి డబ్బుల్లేవనీ, ఓ యాభై రూపాయిలు ఇచ్చి జీతంలో తగ్గించుకోమనీ బ్రతిమాలింది చంద్రమ్మ. చచ్చే ఆవుకి వైద్యమొకటా? అందుకు తను డబ్బివ్వాలా? కాస్త చనువిస్తే నెత్తికెక్కుతారీ అలగా జనాలు. ఎద్దొన్నులివ్వడానికి తను నోట్ల కట్టలు కుప్ప పోసుకుని కూర్చున్నాడనుకుంటోందా? అటు వంటి పప్పులేవీ ఉడకవనీ, ముందు వెంటనే ఆ పేడ కుప్పా, చెత్తా చెదారం తీసేసి శుభ్రం చెయ్య మని చెప్పాడు. ఇంటి ముందున్న విశాలమైన ఖాళీ స్థలంలో గార్డెన్ వేసి మధ్యలో లాన్ వెయ్యాలనీ, మళ్ళీ తనొచ్చేసరికి పేడకుప్పలు కనిపించకూడదనీ హుకుం జారీచేసి వెళ్ళాడు.

కాసేపటికే ఆవుని తోలుకుంటూ వీరయ్య వచ్చాడు. కాలు కుంటుతూన్న ఆవుని చూస్తోంటే అతని కళ్ళు చమరుస్తున్నాయి. నెప్పితో మాలచ్చిమి ఎంత బాధపడుతోందో పాపం. నెప్పివల్ల గడ్డిపరక కూడా కొరకడం లేదు. దానికి చిట్టూ తవుడు వంటి దాణాలు పెట్టే స్థోమతు తనకు లేదు. చిన్నపచ్చగడ్డి మోపు కూడా కొనడానికి తనవల్ల కావడం లేదు.

చంద్రి షావుకారు వచ్చి వెళ్ళిన వైనం చెప్పింది. వీరయ్య పేడకుప్ప వైపు చూసాడు. అది అక్కడ నుంచి తీసెయ్యాలి. పేడ కూడా చాలా ఖరీదైన వస్తువైపోయింది! కొత్త ఇళ్ళకి స్లాబులు వెయ్యడా నికి పేడ కావాలి. బడా బాబుల గులాబీల గార్డె న్లకి పేడ కావాలి. అందుకే చుట్టుప్రక్కల పల్లెల నుంచి పట్నాలకి ట్రాక్టర్ల మీద పేడ తోల్తారు. ఆ కుప్పంతా కల్సి ఓ ట్రాక్టర్ అవుతుందేమో. ట్రాక్టర్ పేడ ఖరీదు నాలుగొందలపై మాటే. అందులో సగం వచ్చినా చాలు - మాలచ్చిమి కాలుకి వైద్యం చేయించగలడు. పేడమ్మే ట్రాక్టర్‌వాడిని రేపు పట్టుకోవాలి అనుకుంటూ చెదరుమదురుగా వున్న ఇటుకముక్కలూ సిమెంట్ పెచ్చులూ ఏరి శుభ్రం చెయ్యడం మొదలుపెట్టాడు.

మాలచ్చిమిలో తన బాల్యాన్నీ, కోల్పోయిన జీవి తాన్నీ వెదుక్కుంటాడు తను. తనకి ఊహవచ్చేస రికి తమకీ ఓ ఆవూ, దూడా, కొంచెం పొలమూ వుండేవి. తన తండ్రొక సన్నకారు రైతు. అప్పటికి దేశానికింకా స్వాతంత్ర్యం రాలేదు. తనకి తొమ్మిదే ళ్ళొచ్చేసరికి తన తండ్రి వ్యవసాయంలో అప్పులపాలై



తనఖాపెట్టిన భూమిని విడ
పించుకోలేకపోయి తన

పొలంలోనే కూలి మనిషయ్యాడు! స్వాతంత్రం వచ్చేనాటికి తనకి పధ్నాలుగేళ్ళు. సొతంత్రం వచ్చింది, సొతంత్రం వచ్చిందంటూ జెండాలె గరేసి ఎవరెవరో టోపీలు పెట్టుకున్న పెద్దోళ్ళు మిఠాయిలు పంచుతోంటే తను అమాయికంగా తండ్రి నడిగాడు – 'సొతంత్రం వచ్చేస్తే – మన పొలం మనకి తిరిగొచ్చేస్తుందా? ఇంక కూలి పన్లు చెయ్యక్కర్లేదా' అని. తండ్రి విరక్తిగా నవ్వాడు. "సొతంత్రం మనక్కాదు. ఇక నుంచి మీ వాళ్ళని మీరే దోచుకోండని తెల్లదొర్లు నల్లదొర్లకి తాళం చెవులిచ్చిపోయారు. మనవెప్పుడూ కూలి మనుషులమే" అన్నాడు తండ్రి. తన తండ్రి కొంచెమైనా చదువుకున్నాడు. తొమ్మిదేళ్ళకే తను పిల్లకూలీగా మారాల్సిరావడంతో చదువుకోవాలనే తన కోరికకి ఆదిలోనే హంసపాదు పడింది. అసలీ తెల్లోళ్ళు సప్తసముద్రాలూ దాటి మన దేశమెలా వచ్చారు? మనోళ్ళ దగ్గర పాశుపతాస్త్రాలూ, బ్రహ్మాస్త్రాలు బోలెడున్నాయని గుళ్ళో పురాణం చెప్పే పూజారీ, హరికథల భాగవతారూ చెప్తారే! తెల్లోళ్ళ తుపాకుల ముందు మనోళ్ళ బ్రహ్మాస్త్రాలు పన్చెయ్యలేదా? ఇవన్నీ అడగాలనీ, తెలుసుకోవాలనీ వుంటుంది



తనకి. కానీ తన ప్రశ్నలకి ఎవరు సమాధానాలు చెప్తారు? తన భవిష్యత్తులాగే అన్నీ తెలుసుకోవాలనుకునే తన జిజ్ఞాసా కూడా కనిపించని ఇనప పాదాల క్రింద నలిగిపోయింది. అందరూ చదువుకుంటే గొప్పోళ్ళ పల్లకీలు ఎవరు మోస్తారు? తండ్రి చెప్పిన సమాధానం తనకి పూర్తిగా అర్థమవలేదుకానీ, ఒక విషయం మాత్రం తెలిసొచ్చింది. సొతంత్రం వచ్చినాసరే చేతులు మారిన పొలం తమకింక తిరిగిరాదనీ, జీవితాంతం కూలిమనుషులుగానే బ్రతకాలనీ అర్థమైంది. ఈపాటిదానికి సొతంత్రం వచ్చిందని సంబరపడ్డం ఎందుకో, గాంధీతాత జైలుకెళ్ళి తెచ్చిన సొతంత్రం ఎవరికో తనకి అర్థంకాలేదు.

షావుకారు బిల్డింగ్ పని దాదావుగా పూర్తికావచ్చింది. పని వున్న రోజుల్లో ఇద్దరికీ రోజు కూలి దక్కేది. ఇవుడు పనిలేదు కాబట్టి వాచ్‌మేన్‌గా వచ్చే ఆ కాస్త జీతమే ఆధారం. తనూ, చంద్రి మాత్రమే అయితే కలోగంజో తాగి బతుకుతారు. ముసలి వయసులో తమ ప్రాణాలకి రెండేళ్ళ మనవరాలొకతె గుదిబండైంది. కూతురు మాలచ్మి మొగుడు బ్రిడ్జి పనిలో ప్రమాదవశాత్తూ మరణిస్తే – అప్పటికే కడుపుతో వున్న కూతురు ప్రసవించి గుర్రవువాతం వచ్చి వైద్యసహాయం లేక దిక్కులేని చావుచచ్చింది. తను చూస్తూనే నిస్సహాయంగా నిలబడ్డాడు. తన కళ్ళమ్మట ఒక్క నీటి చుక్క కూడా రాలేదు! తన నిస్సహాయత మీద తనకే అసహ్యం పుట్టింది. ఈ దేశంలో షావుకారు బాబులాటి వాళ్ళ కోసమే డాక్టర్లూ, ఆసుపత్రులూ, మందులూను. దీపం పురుగుల్లా రాలిపోయే అలగాజనాలకి వైద్యవేమిటి? కూలీ నాలీ చేసుకునేవాళ్ళు మనుషులేనా? మనుషులంటే షావుకారు బాబులు!

తల్లిపాలకి నోచుకోని ఆ పసిదాని కోసం గుక్కెడు


అందానికి... ఆరోగ్యానికి... సహజ సౌందర్యానికి...






SSS హెర్బల్ బాత్ పౌడర్

- సంపూర్ణ స్నానానుభూతికి...
- మొహంపై మొటిమలు, మచ్చల నివారణకు...
- రోజువారి స్నానానికి (సబ్బు అవసరం లేకుండా)
- స్త్రీ, పురుషులు, పిల్లలు, ఇంటిల్లిపాది వాడదగినది
- ఆయుర్వేద వనమూలికల సమ్మేళనముతో స్వచ్ఛమైన తయారీ...
- మీరు మరచి పోలేని...

మీయింటిల్లిపాది నేస్తం...

Prabhava

భారతీయ సాంప్రదాయ సంస్కృతికి ఇదో ప్రతీక...

తయారుచేయువారు: శ్రీ షిర్డిసాయి హెర్బల్ ప్రొడక్ట్స్

5-51/2, శ్రీ వేంకటేశ్వర కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్ - 35, ఫోన్ : 879394.

ఆంధ్రప్రదేశ్ నందు ప్రాంతాల వారిగా డీలర్ల నియామకం కొరకు సంప్రదించండి:

# చిన్నా స్కూల్‌కెళ్తున్నావా! జాగ్రత్త!

అరవిరిసిన నేత్రాలతో సంపూర్ణ స్వేచ్ఛాయుత
ప్రపంచ విహంగాన్ని పరిశోధించాలని
స్కూల్‌కెళ్తున్నావా! చిన్నా జాగ్రత్త!
నీకే తెలియని ఏదో వ్యామోహంతో స్కూల్‌కెళ్తున్న నిన్ను
పాఠశాల ప్రయోగశాలలో రసాయనం చేసి
నీపై సరిక్రొత్త సాంకేతికాన్ని కనిపెట్టగలరు
చిన్నా! నిన్నెలా కనిపెట్టుకోగలను!

సున్నితమైన నీ కరకమలాలతో పుస్తకాల బస్తాలు మోయించి
నీ మస్తిష్క, దేహాన్ని గాయపరచి, ఆ గాయంతో వారు నిరంతరం
ఆక్రమిత వ్యాపారాలు సాగించుకోగలరని నీకెలా అర్థం చేయించగలను?
నీ ఆలోచనలకు, ఆశయాలకు ఎవరు రూపకల్పన చేయగలరని స్కూల్ కెళ్తున్నావు?
నిన్ను మాంసంముక్కలా కాల్చుకుతింటారని
అందులో నీ చిన్నారి మేధస్సును నంజుకుంటారని
మార్కుల జాబితా కోసం డబ్బుల్లేక అల్లల్లాడుతూ
దాని క్రింద నీవు సమిధవై నిలువెల్లా కాల్తున్నప్పుడు
ఆ వెల్తుర్లో వాళ్ళు కేరింతలు కొడుతూ విందులు చేసుకోగలరని
నీకెలా తెలియచేయగలను?

డొనేషన్ల రాపిడితో, చిత్రవిచిత్ర ఫీజుల విన్యాసాలతో
నిన్ను త్రాడుపై నడిపిస్తూ, నీ తల్లిదండ్రులకు క్షణక్షణం
భయాన్ని కలిగిస్తూ, వారిని సర్కస్ ఫీట్లు చేయిస్తూ
తమ పబ్బాలు గడుపుకోగలరని నీ కెలా విన్నవించగలను?

నీ వీపుపై వృత్తలేఖిని నానించి, నీ చుట్టూ ఏ కొలతా లేని
అస్తవ్యస్త వృత్తాన్ని గీచి ఏర్పడిన వుండులో మాటల తూటాలు
గ్రుచ్చి నిన్నెంత చిత్తక్షోభ పెట్టగలరో? అర్థం చేసుకున్నాను
నిన్నెలా ఈ ప్రమాదం నుండి తప్పించుకోగలను?

వైజ్ఞానిక రహదారులు నిర్వీర్యమై ప్రవహిస్తుంటే
విద్యావ్యవస్థకు కలుషిత వాతావరణం చేసే అప్రభుత్వ సామ్రాజ్య
పట్టాభిషేకానికి నీ కాళ్ళూ, చేతులూ, కలాలు కాపీలు
అంగవైకల్యం చెందబోతున్నాయని నీకెలా నివేదించగలను?
నీ కరకమలాలపై కనికరం లేని కాఠిన్యం సెగలు కక్కినప్పుడు
నేనెంత వేదన చెందానో చెప్పి నిన్నెలా ఒప్పించగలను?
నీలోని వివేక రాగాన్ని క్లోజప్‌లో ఎలా పాడించగలను?

నీ విజ్ఞాన బాహుళ్యంతో సమాజాన్ని సస్యశ్యామలం
చేసేవరకూ నిరీక్షించమంటావా?
ఎదిరిచూపుకు ఎదిరిచూపే జవాబైతే!?
నవసమాజ నిర్మాణ సారథివెలా అవుతావని
నా ఆలోచనాపరంపర నా మనస్సుపై దాడిచేస్తోంది
అయినా దాడిని ఎదుర్కొని నిరీక్షిస్తాను

నీలోని ఆశను మార్దవంచేసి
నీ భవిష్యత్తుని ఈస్ట్‌మన్‌కలర్‌లో చూపించి
నిన్ను స్కూల్‌కి పంపిస్తున్నారు
చిన్నా జాగ్రత్త! జాగ్రత్త!

— శేషం సుప్రసన్నాచార్యులు

---

పాలచుక్క కోసం ఎలాగో ఆ బక్క ఆవుని సంపాదించాడు. ఇచ్చిన పూట కాసిని ఇస్తుంది. లేనినాడు లేదు. దానికి గుప్పెడు పచ్చగడ్డి పరకలు కూడా వెయ్యలేని స్థితిలో తనుంటే పాలివ్వక పోవడం దాని తప్పా? దాన్ని మాలచ్చిమి అని పిలుస్తూ కూతురి చావుని తేలిగ్గా తీసుకోగలుగుతున్నాడు. పొద్దుటే దాని ముఖం చూస్తే తనకో తృప్తి. బక్కచిక్కితేయేం ఎంత అందమైన కళ్ళు. దాని ముఖంలో ఎంత పవిత్రత! ఎంత సాధుజంతువు! అటువంటి ఆవుని కబేళాకి తోలెయ్యమనడానికి షావుకారికి నోరెట్టావచ్చిందో! గొప్పోళ్ళు మనుషుల్ని కరిచే కుక్కల్ని పెంచుతారుగానీ గోవుల్ని పెంచరుగా.

యేడాదికేడాదికీ పచ్చగడ్డి దొరకడవే కష్టమైపోయి గడ్డిమోపుల రేటు ఆకాశాన్నంటుతోంది. ఊళ్ళు విస్తరించి ఇళ్ళూ, ఫ్యాక్టరీలు పెరిగిపోతూ పచ్చని పొలాలూ, పచ్చికబయళ్ళు చూస్తూండగానే కనుమరుగైపోతూంటే జీవాలకి గడ్డెక్కడ్నించి వస్తుంది? మనుషులు స్వార్థానికీ, మూర్ఖత్వానికీ పచ్చదనం మటుమాయమై ఎక్కడపడితే అక్కడ కుళ్ళు కాలవలూ, పెంకుప్పలూ పెరిగిపోతూండడం సొంత భూమి పోగొట్టుకుని పల్లెనుంచి పట్నానికి తరలి వచ్చిన తను చూస్తూనే వున్నాడు.


* * *

రెండు రోజుల తర్వాత షావుకారు లాన్ వెయ్యాల్సిన చోట రెండు లారీల చెరువుమట్టి తెప్పించి పోయించాడు. తోటమాలి వచ్చి ఆ మట్టిలో చీకిన పేడ కల్పించి లాన్ అంతా సర్దించి ఉంచమని చెప్పి వెళ్ళాడు. తీసి అవతల పారెయ్యమన్న వీరయ్య పేడకుప్ప మీద షావుకారి దృష్టి పడింది. ఆ పేడని తెప్పించిన మట్టిలో కలపమన్నాడు. దాన్ని అమ్మడం జరిగిపోయిందని, ట్రాక్టర్‌వాడొచ్చి డబ్బిచ్చి తోలుకువెడతాడని చెప్పాడు వీరయ్య. "ఆ ఖరీదు వేసిస్తాలే. ముందు పని చూడు. రెండ్రోజుల్లో కార్పెట్ గ్రాస్ తెప్పించి నాటించాలి. గృహప్రవేశం నాటికి గడ్డి పట్టుకుచ్చులా పెరగాలి" అన్నాడు షావుకారు. వీరయ్య మారుమాట్లాడకుండా అలాగే చేశాడు. చంద్రమ్మ రెక్కలు ముక్కలు చేసుకుని కొత్త ఇంటి పరిసరమంతా అద్దంలా శుభ్రం చేసింది.

బిల్డింగ్ ఫినిషింగ్ పనులు చకచకా పూర్తయ్యాయి. మార్బుల్ ఫ్లోరింగులూ, ఖరీదైన రంగులు వేయించడం, షాండ్లియర్లు వ్రేలాడదీయించటం, డెకరేషన్లూ పూర్తయ్యాయి. కానీ కార్పెట్ లాన్ పాతడానికి వస్తానన్న తోటమాలి మాత్రం ఎందుకో మళ్ళీ రాలేదు. "ఈ అలగా జనాలింతే. నీతీ నిజాయితీ లేని దొంగలు" అని షావుకారు చిందులు తొక్కాడు.

గృహప్రవేశానికి వారం రోజుల ముందే కాంపౌండ్‌లో ఓ మూలగా వున్న వీరయ్య పాకనీ, ఆవునీ అక్కడి నుంచి తీసెయ్యమన్నాడు షావుకారు. మరొక ఇంటి పని దొరికేదాకా ఉండనివ్వమని బ్రతిమాలి భంగపడ్డాడు వీరయ్య. గృహప్రవేశానికొచ్చే కోటీశ్వరులైన అతిథుల ముందు దిష్టిబొమ్మలా ఆ

# శిఖరాగ్రం



తలవని తలంపుగా
నిన్ను చూపిన ఉదయం
ఎన్ని ఉదయాల తపస్సు ఫలమో!

అంతవరకూ దుమ్ము పట్టిన అద్దంలా
మసకబారిన ఉదయం
అప్పుడే తెరలు తొలగించుకుని
తెల్లని పువ్వులా విచ్చుకొని
సుప్రభాతం చెబుతున్నట్లుంది

నిన్ను పలకరించాలనే తలంపు
,నా ముందు కనువిందు చేసే పూదోటలో
నా అంతరంగాన్ని మత్తెక్కిస్తున్న
సహస్రదళ పుష్పగుచ్ఛాన్ని
మృదువుగా స్పృశించాలనే స్పృహలాంటిది

నిన్ను పలకరించాలనే తలంపు
సుమధుర స్వప్నంలో
అదృశ్యమౌతున్న దేవకన్య
చేలాంచలాల్ని అందుకోవాలనే
స్వాప్నికుని తాపత్రయం లాంటిది

నిన్ను పలకరించాలనే తలంపు
ఒక ఆర్తి
ఒక ఆవేదన
ఒక సంతప్త హృదయఘోష
ఒక ఆధ్యాత్మిక చింతన

నా అరకొర పలకరింపుతో
నీ చివురు పెదవులపై విరిసీ విరియని నవ్వు
అతి జాగ్రత్తగా గులాబీల్లా ఎర్రబడ్డ చెంపలు
నీ స్వరం నుండి చిరుగజ్జెలా నిక్వాణించిన నాదం
నన్ను మలయసమీరం మీదుగా
మరో కొత్త ప్రపంచంలో శిఖరాగ్రం చేర్చుతాయి

– సుదర్శన్


పాక, ఆవు వుండటానికి వీల్లేదని షావుకారు ఖరాకండిగా చెప్పాడు. వీరయ్య మౌనంగా ఆ భవనానికి కొంచెం దూరంలో వున్న పెద్ద వేపచెట్టు క్రిందకి మకాం మార్చాడు. గృహప్రవేశానికి రాత్రి ఏడున్నరకి ముహూర్తం పెట్టాడు సిద్ధాంతి. ఎనిమిది గంటలకి అతిథులకి బఫేడిన్నర్.

కొత్తపెళ్ళికూతురికి మేలి ముసుగు వేసినట్టు భవనానికి పై నుంచి నేల వరకు రంగు బల్బుల తోరణాల ముసుగు వేసారు. స్వాగత ద్వారాల కిరువైపులా ఎయిరిండియా మహారాజుల చిత్రాలు స్వాగతమిస్తున్నాయ్. బాట కిరువైపులా, గార్డెన్ లోనూ అలంకరించడానికి నర్సరీ నుంచి పూల మొక్కల కుండీలతో లారీ దిగింది. వీరయ్య ఆ బరువైన పూలకుండీలన్నీ జాగ్రత్తగా దించి చెప్పిన చోట అందంగా లైన్లలో అమర్చాడు. సప్లై కంపెనీ వాళ్ళ వేన్‌లోంచి వాటర్ ఫౌంటెన్లూ, గులాబీ రేకుల్నీ, సెంటెడ్ వాటర్నీ అతిథుల మీద స్ప్రేచేసే మిషన్లు దించారు.

అప్పుడు దిగింది ఒక ట్రాక్టర్ నిండా తాజా పచ్చగడ్డి. ఆ పచ్చగడ్డి ఎందుకో మొదట వీరయ్యకు అర్థంకాలేదు. చూస్తూండగానే నల్గురు కుర్రాళ్ళు పచ్చగడ్డి మోపులు దించి లాన్‌కి కేటాయించిన స్థలంలోనూ, బాట మీద చిక్కగా, ఒత్తుగా తివాచీలాగ కన్పించేలా పరిచారు! వీరయ్య నిస్తుపోయాడు. ఆ నడివేసవిలో పచ్చగడ్డి ఖరీదు భగ్గుమంటోంది. అటువంటిది గొప్ప కోసం, రెండు గంటల వినోదం కోసం కొన్ని వందల రూపాయిలు ఖర్చుపెట్టి ట్రాక్టర్ పచ్చగడ్డిని కాళ్ళ క్రింద వేసి తొక్కి నాశనం చెయ్యడమా? పశువుల ఆహారాన్ని మనుషులు నాశనం చేస్తోంటే ఆ మనుషులకే పాలిచ్చే ఆ మూగజీవులు మనుషులకంటే ఎంత ఉన్నతమైనవి! ఈ గృహప్రవేశపు పనుల హడావుడిలోపడి తను మాలచ్చిమికి ఒక్క చిన్న పచ్చగడ్డి కట్ట కూడా కొని వెయ్యలేకపోయాడు. బరువుగా నిట్టూర్చాడు వీరయ్య.

గార్డెన్‌లో అమర్చిన నాలుగు నిలువెత్తు స్టీరియో బాక్సుల్లోంచి 'ఛోళీకే పీఛే క్యాహై' పాట పదేపదే వస్తోంది. కార్లలోంచి దిగుతూన్న అతిథుల్ని గేటు దగ్గర నుండే వీడియో తీస్తూన్నారు. బఫే డిన్నర్‌కి కేటరింగ్‌కి ఇచ్చిన హోటల్‌వాళ్ళు ఎరేంజ్ చేస్తూన్న డిన్నర్ సెక్షన్, ఫ్రూట్స్ సెక్షన్, ఐస్‌క్రీమ్ సెక్షన్లలోంచి వస్తూన్న లాలాజలాన్ని ఊరించే సువాసనలు డిన్నర్ ఎప్పుడా అనిపించేలా చేస్తూన్నాయి. ఎంట్రన్స్ రిసెప్షన్‌లో వచ్చే అతిథులకి సెంటు పూసి గులాబీ పువ్వుల్ని అందిస్తూన్న సీతాకోక చిలుకల్లాంటి అమ్మాయిల వంక దూరం నుంచి గుబులు గుబులుగా చూస్తున్నాయి కొన్ని కుర్రమీసాలు.

కొత్త గృహంలో మొదట అడుగుపెట్టాల్సిన కాశీ ఆవూ, దూడా ప్రోగ్రాం ప్రకారం ప్రక్క పల్లెటూళ్ళోని భూస్వామి ఇంటి నుంచి సాయంత్రం ఐదు గంటలకే లారీలో రావాలి. టైం ఏడవుతున్నా అవి వస్తూన్న జాడ లేదు. ఓ ప్రక్క పురోహితుడు ఆవునీ, దూడనీ అలంకరించి వుంచమనీ, వాటికి పూజ చెయ్యాలని చెప్పాడు. పట్టుబట్టల్తో రెడీగా వున్న షావుకారు చెవిలో ఆవూ దూడా రాలేదనే వార్త అందింది. అవి లేకుండా శాస్త్రీయంగా గృహప్రవేశం చెయ్యడం ఎలా? అర్థంతరంగా పది నిమిషాల్లో ఆవూ, దూడా పట్నంలో ఎక్కడ దొరుకుతాయి? జుట్టు పీక్కోబోయిన షావుకారు తలలో ఫ్లాష్ వెలిగింది. వీరయ్య... వీరయ్యెక్కడ? మరుక్షణంలో వీరయ్య షావుకారు సమక్షంలో నిలబడ్డాడు. ఊపిరాడని పనితో చెమటలు పట్టి, మాసి కంపుకొడ్తూన్న పంచె, బనీనుతో వున్న వీరయ్యను చూసి షావుకారు ఒక్క క్షణం చీదరించుకున్నా తమాయించుకున్నాడు.




నిమిషాల మీద వీరయ్య ఆవూ, దూడా వచ్చాయి. వాటిని పసుపు కుంకుమలతో అలంకరించసాగారు. మాలచ్చిమి నుదుట కుంకుమతో నిలువు బొట్టు పెట్టారు. వట్టిపోయిన డొక్కు ఆవు, కబేళాకి తోలెయ్యమన్న మాలచ్చిమికి షావుకారు భార్యతో కలిసి దానికి పూజచేసి నమస్కరిస్తోంటే వీరయ్య నిలుగుడ్లేసుకుని చూస్తూనిలబడ్డాడు. సందర్భానికి తగినట్టు ఊసరవెల్లిలా ఎలా వేషాలు మారుస్తారీ మనుషులు! ఈ మనుషుల నైజం తనకెప్పుడూ అర్థంకాదు. నడవలేక నడుస్తూన్న మాలచ్చిమినీ, దూడనీ కొత్తింటి గడప ముందుకు నెట్టారు. అద్దంలా మెరుస్తూన్న పాలరాతి ఫ్లోరింగ్ మీద జారి మళ్ళా కాళ్ళు విరగ్గొట్టుకుంటుందేమోనని వీరయ్య గుండెలు దడదడలాడాయి. అది గడప దాటి లోపలకి పోనని మొరాయించింది. నాలుగు రోజులు నుంచి గడ్డిపరక లేని దాని వంట్లో కాలు తీసి కాలు వేసేందుకు సత్తువేది? "దాని యజమానిని ముందు నడవమనండి. వెనకే అదీ వెడుతుంది" అని సిద్ధాంతి సలహా ఇచ్చాడు. వీరయ్య చెమటకంపు బట్టలు ఎక్కడ తగుల్తాయోనని పట్టుచీరలూ, సూట్లూ తప్పకుని వీరయ్యకు

దారిచ్చాయి. మాలచ్చిమిచేత గడపదాటించి లోప లికి అడుగుపెట్టించడం వీరయ్యకే గగనమైంది.

మాలచ్చిమి, దూడల వెనకే షావుకారు దంప తులూ, వాళ్లతోబాటు అతిథిదేవుళ్ళూ కొత్తింట్లోకి అడుగుపెట్టారు. వీరయ్య ఊపిరి పీల్చుకున్నాడు.

మాలచ్చిమిని బిల్డింగ్‌లోంచి బయటకు తీసుకు వస్తోంటే వీరయ్యకి కళ్ళు తిరిగి కాళ్ళు వణికాయి. చంద్రీ, తనూ ప్రొద్దుట తిన్న చద్దితిండేమో. తననీ, చంద్రినీ ఆవేళ అక్కడే భోజనం చెయ్యమని అంటా డేమో అని చూసాడు తను. తినమనిగానీ, తిన్నావా అనిగాని తనని అడిగినవాడులేడు. తినమనకుండా తినడానికి తను షావుకారి ఇంటి నౌకరూ కాదు, ముష్టివాడూ కాదు.

అతిథి దేవుళ్ళు కొత్తింట్లోంచి బఫె డిన్నర్ జరిగే గార్డెన్లోకి తోసుకుంటూ వెడుతున్నారు. మంచి భోజనమే జన్మలో ఎరగనట్టు ప్లేట్లు లాక్కుంటూ బిరియానీ ఆబగా తింటోన్న ఆ పట్టుచీరల వంక, సూట్ల వంక విచిత్రంగా చూసాడు వీరయ్య. ఐస్‌క్రీమ్ సెక్షన్‌లో చిన్నా పెద్దా అంటూ తేడా లేకుండా 'నాకు నాకు' అంటూ ఎగబడుతోన్న గొప్ప గోత్రాల వాళ్ళవంక విస్మయంగా చూస్తోంటే ఆకలి చచ్చినట్టైంది వీరయ్యకి. చాలు చాలు గొప్పవాళ్ళ విందులు చూస్తోంటే తనకి కడుపు నిండుతోంది.

ఆ జనంలోంచి – చేతుల్లో ఎంగిలి ప్లేట్లతో, ఎంగిలి చేతులు రాసుకుంటూ వడ్డించే చోటుకి అడ్డదిడ్డంగా ఎగబడుతోన్న అతిథుల మధ్య నుంచి మాలచ్చిమినీ, దూడనీ లాక్కొస్తూంటే లాన్‌లో అతిథుల కాళ్ళ క్రింద ఒత్తుగా పడివున్న పచ్చగడ్డి పరకల కోసం మాలచ్చిమి తల వంచడంతో దాని కొమ్ములు తగిలి అతిథిదేవుళ్ళు కకావికలై పరిగెత్త సాగారు. బఫె డిన్నర్ మధ్యలో జంతువులా! "ఛ! ఛ... ఛ... యె...హె...హె... త్వరగా లాక్కెళ్ళు' ' అంటూ వీరయ్యని అదిరించడం మొదలుపెట్టారు – అదెక్కడ కుమ్ముతుందోనని అటూ ఇటూ పరి గెడుతూ.

**అంతేనా!**

థియోడార్‌స్టామ్ సుప్రసిద్ధ జర్మన్ రచయిత. వంద సంవత్సరాలకు పూర్వం జులై 4, 1888న ఇతడు మరణించాడు. సుమారు 40 సంవ త్సరాల రచనా జీవితంలో రమారమి 58 నవలలు వ్రాశాడు. 1850లో రచించిన ఇతడి నవల 'ఇమ్మెన్సీ' 30వ ముద్రణాభాగ్యాన్ని పొందింది.

– గోపిశెట్టి మానస

కొద్ది నిమిషాల క్రితం గృహప్రవేశానికి అతి ప్రధానమైన పాత్ర వహించిన మాలచ్చిమి ఇవుడు అప్రధానమై అందరికీ అడ్డుతగుల్తోంది. పచ్చగా నవనవలాడుతోన్న తాజా గడ్డిని మాలచ్చిమి వద లేకపోతోంది. వీరయ్య పలువుతాడు పట్టుకుని ఎంత బలంగా లాగినా ఒక్క అంగుళం కూడా కదలనని మొరాయిస్తోంది! ఆ బక్కజీవి గుప్పెడు గడ్డిపరకల కోసం ఎంత బలంగా పెనుగులాడు తోంది! వీరయ్యకి దాన్ని లాగలేక చమటలు పడుతున్నాయి.

వందలు ఖర్చుపెట్టి తను కృత్రిమంగా తయా రుచేయించిన పచ్చని లాన్‌లో అతిథులు ఎలా బఫెడిన్నర్‌ని ఎంజాయ్ చేస్తూన్నారో చూద్దా మని అటువచ్చిన షావుకారు లాన్‌లో వీరవిహారం చేస్తూన్న మాలచ్చిమిని, దాంతో తంటాలు పడు తూన్న వీరయ్యనీ చూసి సహనం కోల్పోయాడు. "ఛీ! ఛీ! దరిద్ర జంతువు! ముందు దాన్ని బయ టకు తరువు. నువ్వు దగ్గరుండే దానిచేత లాన్ తొక్కిస్తున్నావా? ఇంత అట్టహాసంగా ఫంక్షను జర గడం నీకు కన్నుకుట్టిందా యేం...?" షావుకారు గొంతు పెంచి అరుస్తున్నాడు వికృతంగా.

అవమానంతో, ఆకలితో దహించుకుపోతూన్న వీరయ్యకి షావుకారు మాటలు గుండెలో గున పంలా గుచ్చుకున్నాయి. మాలచ్చిమి డొక్కలో బలంకొద్దీ ఒక్క పోటు పొడిచి బలంగా ఈడ్చు కుంటూ పోయాడు గేటుబయటకి. తల్లి వెనకే దూడా పరిగెత్తింది గడ్డిపరకలు వదిలేసి.

మాలచ్చిమి... గోవుమాలచ్చిమి... తల్లిలాటి గోవు మాలచ్చిమి మీద షావుకారు మీద అసహ్యం కొద్దీ చెయ్యి చేసుకున్నాడు తను. తన చెయ్యి అక్కడకి విరగ్గొట్టుకోవాలనిపిస్తోంది. తమ సరదా కోసం, తమ బలిసినతనం ప్రదర్శించుకోడానికి తన ఆహారాన్ని కాళ్ళ క్రింద వేసి తొక్కేస్తూన్న మానవాధముల్ని "ఇదేం పని బుద్ధిహీనుల్లారా?" అని నిలదీసి అది అడగలేదు. అందుకే అది గోవు అయిందేమో. రెక్కాడితేనేగాని డొక్కాడని తన లాటి దౌర్భాగ్యులందరూ మాలచ్చులే.

ఈ దేశంలో జనాలవి పాపం – హింసని భరిం చలేని జాలిగుండెలు. అందుకని ఇక్కడ గోవుల్ని చంపరు. అవి బ్రదికే పరిస్థితుల్ని మాత్రమే చంపి వాటిని జీవచ్ఛవాల్ని చేస్తారు! ఈ గోవులు కొమ్ములు విసిరే రోజు తను చూడగలడా?

చంద్రి! ... చంద్రెక్కడ చాకిరీ చేస్తోందో! కాలే కడుపుతో ఎంగిలి బిరియాని ప్లేట్లు కడుగుతుం దేమో. చంద్రి కోసం వెనక్కి తిరిగి చూసాడు. తడిదేరి మసకలు కమ్మిన కళ్ళకి లాన్‌లో నవ్వుతూ, తుళ్ళుతూ ప్లేట్లతో తిరుగుతూన్న ఆకారాలు విచిత్రంగా కన్పించసాగాయ్.

సూటూ బూటూ నెక్‌టైలతో, సఫారీ సూట్లలో, కూలివాడి సంవత్సరాదాయం కన్నా ఖరీదైన కంచి పట్టుచీరలమీద అంతకన్నా ఖరీదైన బరువైన నగ లతో గుండ్రంగా బలిసిన మెడలదాకా మామూ లుగానే వున్న గున్న ఏనుగుల్లాంటి ఆ శాల్తీలకి ఆపైన మాత్రం గాడిద తలకాయలు! ఆ ఆకారాల చేతుల్లోని డిన్నర్ ప్లేట్ల నిండా పచ్చగడ్డి పరకలు! కసకసా నవుల్తూన్న చప్పుడు!

'ఛోళీకే పీఛే క్యాహై' మంద్రంగా వినిపిస్తూనే వుంది.




**యాష్ ట్రే**

రాల్ఫ్‌నెల్సన్ అనే హాలివుడ్ దర్శకుడు ఒక నటికి సూచనలుఇస్తూ ఆమె చేతికి ఒక యాష్ ట్రే ఇచ్చి "దీన్ని నువ్వు శక్తి కొద్దీ నీ మొగుడి మీదికి విసరాలి" అన్నాడు.

ఆమె ఆ విధంగానే విసిరింది. చిత్రంలోని, కథా నాయకుడి మీద కాదు – రాల్ఫ్ నెల్సన్ మీద. ఫలితంగా అతని నుదుట 19 కుట్లు కుట్టారు. ఇంతకీ నిజ జీవితంలో అతనే ఆమె మొగుడట!

– పి.ఆర్. బద్దిగం

